# బోధన్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 19(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని గోవుల సంరక్షణే ధ్యేయంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సంయుక్తంగా బీటీ ఫార్మసీ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. స్థానిక శ్రీ చక్రేశ్వర శివ మందిర ఆవరణలోని గోశాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పశువైద్యులు గోవులకు క్షుణ?ంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. ఈ సందరరేగా ఐ క్యాంప్ జిల్లా చైర్మన్ లయన్ సురాబత్తుని శ్రీనివాస రావు (ఎంజేఎఫ్) మాట్లాడుతూ.. మూగజీవాల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ ఎం.గోవింద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లయన్ క ృష?, ప్రతినిధులు ఇంద్ర గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, పశువైద్య నిపుణులు, గోశాల పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణకు 'హెచ్‌పీవీ' టీకా రక్షణ : వైద్యాధికారి రాజ్ కుమార్



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 19(డీడీ9 వార్త) :** మహిళలను వేధించే ప్రాణాంతక గరాశేయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో దోహదపడుతుందని వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. సాలూర మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు ఈ టీకాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. హ్యూమన్ పాపిలోమా వైరస్ కారణంగా మహిళల్లో గరాశేయ క్యాన్సర్, పురుషుల్లో జననాంగ మొటిమలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ముందస్తుగా టీకా తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను సమర్థంగా అడ్డుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా 9 నుంచి 14 ఏళ్ల లోపు బాలికలకు ఈ టీకా వేయించడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు ఈ టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసికోల్లాసం : బోధన్ ఏసీపీ శ్రీనివాస్



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 19(డీడీ9 వార్త) :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సంపూర? మానసికోల్లాసం కలుగుతుందని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. బోధన్ పట్టణ శివారులోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో మైనారిటీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడోత్సవాలను శుక్రవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, ఇవి ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా సూర్తిని అలవరచుకోవాలని సూచించారు. పాఠశాల దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, వ్యాయామ ఉపాధ్యాయురాలు గీత, మైనారిటీ సొసైటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# బిజెపి కి జై కొట్టిన పల్లెలు











**- పతంగే బ్రహ్మానంద్, బిజెపి జిల్లా అధ్యక్షులు**

**బజార్హత్నూర్, డిసెంబర్ 19 (డిడి9వార్త):-** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పార్టీ మద్దతుదారులకు పల్లె ప్రజలు జై కొట్టారని, అత్యధిక స్థానాల్లో బిజెపి సర్పంచ్ లను గెలిపించి బిజెపి తోనే గ్రామాల అభివ ృద్ధి సాధ్యమని ప్రజలు చాటి చెప్పారని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ అన్నారు. శుక్రవారం బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ నిర్వహించిన నూతన సర్పంచ్ల సన్మాన కార్య క్రమంలోఆయనపాల్గొనిమాట్లాడారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ సొంత మండలంలో బిజెపి 13 మంది సర్పంచ్లను గెలుచుకుని, బజార్ హత్నూర్ మండలంలోఅత్యధిక సర్పంచ్లు గల పార్టీగా బిజెపి నిలిచిందని అన్నారు. గ్రామాల అభివ ృద్ధికి నరేంద్రమోదీ నేత ృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, ఇతర సహకారాలు, పథకాల పట్ల ప్రజలు అవగాహనపెంచుకున్నారని, బిజెపి పట్టణాలకు మాత్రమే పరిమితం అనుకుంటున్న వారికి ఇదొక చెంపపెట్టని అన్నారు. గ్రామ గ్రామాన గడప గడపకు బిజెపి విస్తరించిందని, రాబోయే ప్రతీ ఎన్నికలో బిజెపి విజయంలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు నూతన సర్పంచ్లకు పతంగే బ్రహ్మానంద్ శాలువాలు కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్లు మెస్రం మాధవ్, యాదవ్ రావు, పెందూర్ సంగీత, మడావి సింధు, గారులే పూజ, కుడ్మెత విజయ, సూర్యవంశీ నిషాతాయి ,గోటుముకులేసుభాష్ , గెడం సావిత్రి బాయి, సిడాం హిరాబాయి, పెందూర్ గంగామణీ, అరవింద్, కొడప పద్మ,లు, బిజెపి మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, నాయకులు కొత్త శంకర్, నానం రమణ, బొడ్డు భోజన్న, అల్కే గణేష్, గాజుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం మార్పు పేదల పొట్ట కొట్టడమే

**నిజామాబాద్, డిసెంబర్ 19(డీడీ9 వార్త) :** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో తీసుకొస్తున్న మార్పులు గ్రామీణ పేదలకు ఉరితాడులా మారుతున్నాయని, సంక్షేమ పథకాలను నీరుగార్చి పేదల పొట్ట కొట్టడమే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని సీపీఐ(ఎం) నగర కమిటీ ధ్వజమెత్తింది. నూతన చట్టం ద్వారా ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిజామాబాద్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందరరేగా సీపీఐ(ఎం) నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ సవరణల ముసుగులో పేదల సంక్షేమానికి గండికొడుతోందని విమర్శించారు. దశాబ్దాలుగా పేదలకు ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ



చట్టం పేరును 'విబిజి రాంజీ'గా మారుస్తూ, పనిదినాల్లో కోతలు విధిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో కుట్రలు సాగుతున్నాయని ఆరోపించారు. గత కొన్నేళ్లుగా నిధుల కేటాయింపులో కోతలు విధిస్తున్న కేంద్రం, తాజాగా పథకం నిధుల్లో 40 శాతాన్ని రాష్ట్రాలే భరించాలని చెప్పడం దుర్మార్గమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీయడంతో పాటు పేదలకు అందాల్సిన ఉపాధిని దూరం చేయడమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కేంద్రం తన నిర?యాన్ని పునరాలోచించుకోవాలని, పాత చట్టాన్నే యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏ. అనిత, సంగీత, రజియా, యశోద, మంగళ్ బాయ్, సారిక, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పన్నులు వంద శాతం వసూలు చేయాలి : అదనపు కలెక్టర్ అంకిత్ ఆదేశం

**- సబ్ కలెక్టర్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష**

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 19(డీడీ9 వార్త) :** బోధన్ మున్సిపల్ పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు వంద శాతం పన్నులను వసూలు చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణ అభివ ృద్ధి అనేది పన్నుల వసూళ్లపైనే ఆధారపడి ఉంటుందని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. బకాయిల వసూలుపై సిబ్బంది ప్రత్యేక ద ృష్టి సారించాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ఆరా తీస్తూ.. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ, అడ్డంకులను వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. సకాలంలో పనులు పూర్తి చేసి పేదల సొంతింటి కలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్



జాదవ్ క ృష?, మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

